# సృజనకు అద్దం పట్టిన సైన్స్ ఫెయిర్

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- ఘనంగా సైన్స్ దినోత్సవం
- ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



పామర్రు అసిస్సి హైస్కూల్‌లో ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

**పామర్రు:** విద్యార్థుల సృజనకు సైన్సు ఫెయిర్ అద్దం పట్టిందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. పామర్రు గ్రామంలోని అసిస్సి హైస్కూల్‌లో నిర్వహించిన జాతీయ సైన్సు దినోత్సవంలో ఎమ్మెల్యే మంగళవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. విద్యారంగంలో దేశ రాజధాని ఢిల్లీకంటే ఎక్కువగా మన రాష్ట్రంలో సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ఎగ్జిబిషన్ బుధవారం కూడా కొనసాగుతుందని అన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, ఎంఈవో పి.విజయలక్ష్మి, అసిస్సి ప్రిన్సిపాల్ సిస్టర్ సునీ చాకో, స్కూల్ కరస్పాండెంట్ మెర్సి జోసఫ్, పాఠశాల పీఈటీ ఎం.గ్లాడిసన్ తదితరులు పాల్గొన్నారు. ఏఎస్ఎంలో హైస్కూల్‌లో జాతీయసైన్సు దినోత్సవం నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఏ పూర్ణచంద్రారెడ్డి, హెచ్ఎం శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**గుడ్లవల్లేరు:** జాతీయ సైన్స్ దినోత్సవం, డాక్టర్ సి.వి.రామన్ జయంతి సందర్భంగా విన్నకోట జెడ్పీహెచ్ఎస్, అంగలూరు డైట్‌లో ఛాత్రోపాధ్యాయులు, విద్యార్థులు ప్రదర్శించిన 70కు పైగా వైజ్ఞానిక ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. తొలుత సి.వి.రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. డైట్ ప్రిన్సిపాల్ కె.లక్ష్మీనారాయణ, హెచ్ఎమ్ బి.బాలాజి, ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు, కిశోర్‌కుమార్, సీహెచ్.మురళీకృష్ణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎస్.రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మండవల్లి:** మండవల్లి హైస్కూల్‌లో సుధామ ఫౌండేషన్, ఐక్య వేదిక మండల శాఖ సంయుక్తంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలకు అధికారులు మంగళవారం బహుమతులు అందజేశారు. తహసీల్దార్ ఎ.జనార్దనరావు, ఎంపీడీఓ పి.మల్లీశ్వరి, సర్పంచ్ మెండా ఝాన్సీ బహుమతులు అందించారు. వ్యాసరచన పోటీల్లో స్థానిక హైస్కూల్ విద్యార్థి సీహెచ్ యువసాయిప్రదీప్, కానుకొల్లు హైస్కూల్ జి.హిమశ్రీ, పుట్లచెరువు హైస్కూల్ విద్యార్థి కె.ధనుష్, మౌనిక, వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం జి.వెంకటేశ్వర్లు,టి.అప్పారావు,కె.సూర్యారావు, లైబ్రేరియన్ షేక్‌పర్వీన, సురేష్ పాల్గొన్నారు.

**పామర్రు(పమిడిముక్కల):** మండల పరిధి అగినపర్రు గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో జన్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాన్యా సైంటిఫిక్‌రంగోలి కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం స్వరాజ్యలక్ష్మి, సైన్సు ఉపాధ్యాయులు, జన్యా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**తోట్లవల్లూరు:** వల్లూరుపాలెం జెడ్పీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. సైన్స్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యా విషయక రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానోపాధ్యాయుడు పీవీఎస్‌ఏ శర్మ అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీదేవి, మల్లీశ్వరి, రామారావు, లక్ష్మి, నాగిరెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

**కైకలూరు:** కైకలూరు జాగృతి స్కూల్‌లో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) తిలకించారు. పిల్లలను అభినందించారు. ప్రిన్సిపాల్ పాతెం జయకిషోర్‌బాబు, ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఉపాధ్యాయులు బీజే ప్రభాకర్, శ్యామ్‌సుందర్, అధ్యాపకులు రవితేజ, నసీరున్నీసా పాల్గొన్నారు. కైకలూరు పలు ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ డేను నిర్వహించారు. కైకలూరు ప్రభుత్వ ఓరియంటల్ పాఠశాలలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ అడవి కృష్ణ హాజరయ్యారు. హెచ్ఎం కట్టా విష్ణుమూర్తి రామన్ ఎఫెక్టు గురించి వివరించారు. ఉపాధ్యాయులు శ్యామ్‌సుందర్, లీలా కుమారి, ధనలక్ష్మి, శ్రీనివాస్, కిషోర్, రత్నకుమారి, దీప్తి, అప్పన్న, హనీఫ్ పాల్గొన్నారు.

**ముదినేపల్లి రూరల్ :** మండలంలోని పలు జెడ్పీహైస్కూళ్లో జాతీయ సైన్స్ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. వడాలి జెడ్పీ హైస్కూల్లో విద్యార్థుల వైజ్ఞాన ప్రదర్శనలను ప్రధానోపాధ్యాయుడు బీఎస్ నాగేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు పరిశీలించి అభినందించారు. ఉత్తమమైన ప్రదర్శనలను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# గ్రామాల అభివృద్ధికి విశేష కృషి

- ఎమ్మెల్యే డీఎన్నార్
- ఊటుకూరులో గడప గడపకు మన ప్రభుత్వం

**ముదినేపల్లి రూరల్:** నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ముదినేపల్లి మండలం ఊటుకూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తొలుత గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్లను ప్రజలకు పంపిణీ చేసి అమలవుతోన్న తీరుపై ఆరా తీశారు. సమస్యలు తెలుసుకుని పరిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రతి సచివాలయ పరిధిలో రూ.20 లక్షలు కేటాయిస్తున్నట్టు చెప్పారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, ఎంపీటీసీ సభ్యురాలు దూసనపూడి లక్ష్మీకుమారి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నేతలు బొర్రా శేషుబాబు, గూడపాటి వరప్రసాద్, దాకరపు శ్రీనివాస్, ఈడే వెంకటేశ్వరరావు, శొంఠి నాగరాజు, దూసనపూడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

- **మండవల్లి:** మండలంలోని నందిగామలంక గ్రామంలో పంట కాలువ మరమ్మతు పనులు మంగళవారం నిర్వహించారు. రూ.2.4 లక్షల ఉపాధి హామీ నిధులతో ఈ పనులు చేపట్టారు. పంట కాలువలను శుభ్రం చేసి సాగు నీరు పారడానికి చర్యలు తీసుకుందని ఎంటీఏ నవీన్ తెలిపారు.

# క్లుప్తంగా

## రోడ్డు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**కైకలూరు:** విద్యుత్ సబ్‌స్టేషన్ అప్రోచ్ రహదారి నిమిత్తం స్థలం ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. గోపవరం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ ప్రాంతాన్ని ఎమ్మెల్యే డీఎన్నార్ సమక్షంలో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు ఇటీవల పరిశీలించారు. దాదాపు ఏడెకరాల స్థలం సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమని గుర్తించారు. దీంతో డీఎన్నార్ మంగళవారం ఆయా రైతులతో చర్చించారు. వారు సానుకూలంగా స్పందించడంపై అభినందించారు. త్వరలో మెరక మట్టి పూడిక పనులు ప్రారంభిస్తామని చెప్పారు. సర్పంచ్ ఉలిసి వసంతకుమారి, నాయకులు శ్యాంబాబు, పోలవరపు శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి

**గుడివాడటౌన్ (నందివాడ):** వైఎస్సార్ సీపీ డాక్టర్స్ అసోసియేషన్ కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ మలిరెడ్డి రవి జగనన్న సచివాలయ కన్వీనర్‌ల మండల ఇన్‌చార్జ్ దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి లను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మలిరెడ్డి రవి మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేసేందుకు కృషిచేస్తానన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మలిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పూడి సుధాకరరావు, కొండపల్లి రంగారెడ్డి, రైతు భరోసా కేంద్రం అధ్యక్షుడు మలిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ప్రసిడెంట్ రాజులపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ విజయానికి కృషి చేయాలి

**గుడివాడటౌన్(నందివాడ):** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి అర్థం అయ్యేలా వివరించవలసిన బాధ్యత గృహసారథులదేనని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషన్ అన్నారు. నందివాడ మండలం గృహసారథుల అవగాహనా సదస్సు నందివాడ లోని కొండపల్లి కన్వెన్షన్ హాలులో మంగళవారం జరిగింది. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) విజయానికి తద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహనరెడ్డిని గెలిపించడానికి కృషిచెయ్యాలన్నారు. నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, సర్పంచ్‌లు సర్రెళ్ల రత్నకుమారి, దారం మరియమ్మ, జాజుల జోత్స్నాదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు తోట నాగరాజు, గోవాడ అశోక్, వసంతల కృష్ణ, బోడి సీతారామరాజు, మాజీ జెడ్పీటీసీ జయలక్ష్మి పాల్గొన్నారు.

## నాణ్యత పాటించండి

**గుడివాడటౌన్(నందివాడ):** జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఎంపీడీఓ బీవై విష్ణుప్రసాద్ పేర్కొన్నారు. నందివాడ మండలం జనార్ధనపురం గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. మౌలిక వసతులు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని సాధ్యమైనంత త్వరలో లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలని ఆయన సూచించారు. కార్యదర్శులు రామ్మోహనరావు, మారుమూడి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## మూలవిరాట్ విగ్రహాల గ్రామోత్సవం

**కూచిపూడి(మొవ్వ):** బాలా త్రిపుర సుందరీ అమ్మవారి దేవాలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠ సందర్భంగా మంగళవారం దీక్షాహోమాలు, మండప దేవతా హోమాలు, గోపూజ, మండప దేవతార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాళ్లపల్లి ఆంజనేయ శాస్త్రి ఆధ్వర్యంలో అర్చకులు, దీక్షదారులతో బింబ శుద్ధి, మహాస్నపన, జలాధివాసము, అంగ హోమాలు జరిపారు. బాలా త్రిపుర సుందరి, రామలింగేశ్వరస్వామి, చండీశ్వర విగ్రహాల గ్రామోత్సవాన్ని వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య నిర్వహించారు.

## ఘనంగా గంగానమ్మ జాతర

**పామర్రు:** గంగానమ్మతల్లి జాతర మహోత్సవం మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అమ్మవారిని స్థానిక ఆలయం వద్ద నుంచి అంగరంగ వైభవంగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపుని నిర్వహించారు. భక్తులు అమ్మవారి ఘటం కుండకు ప్రత్యేక పూజలు చేసి చద్ది నివేదనలను సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నారు. పోతురాజు గడకు నూతన వస్త్రాలను సమర్పించి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. స్థానిక తోట తదితర వార్డులలో గ్రామోత్సవం వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మారెడ్డి వెంకట రామిరెడ్డి, సభ్యులు ఎన్ బాల సుబ్రమణ్యేశ్వరరెడ్డి,బి రాజశేఖర్‌రెడ్డి,జీ చంద్రశేఖరరెడ్డి, ఎం.అంజిరెడ్డి, బీ శ్రీనివాసరెడ్డి, మనోహర్‌రెడ్డి, ఎం. వెంకటరెడ్డి, డి.బాల వెంకటేశ్వరరెడ్డి, కె.సుబ్బారెడ్డి, సూరవరపు కృష్ణ లు తెలిపారు.

## నవధాన్యాల సాగుపై అవగాహన

**మండవల్లి:** మండలంలోని కొర్లపాడు గ్రామంలో డీపీఎం ఆదేశాల మేరకు డిజిటల్ సీఆర్పీ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నవధాన్యాల సాగుపై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వై.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్‌హెచ్‌జీ మహిళలు, నాగవిజయ, ఐసీఆర్పీలు రామారావు, షాహీనా, ఉషారాణి, అహోబలరావు, జగన్, వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# టైలర్ల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే డీఎన్నార్
- ఘనంగా టైలర్స్ డే వేడుకలు



కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా వద్ద టైలర్స్ దినోత్సవంలో ఎమ్మెల్యే డీఎన్నార్

**కైకలూరు:** గ్రామాల్లో దర్జీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. టైలర్స్ డే సందర్భంగా దర్జీలు స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో సంఘ సమావేశం మంగళవారం నిర్వహించారు. ముందుగా సంఘ జెండాను ఎగురవేసి, కుట్టు మిషన్ యంత్ర సృష్టికర్త విలియమ్స్ హోవె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘ సభ్యుల కోసం కైకలూరులో కమ్యూనిటీ హాలును కేటాయిస్తామన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దర్జీలకు ప్రతి ఏటా రూ.10 వేలు సాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. దర్జీల్లో అర్హులందరికీ ఇంటి స్థలాలు కేటాయిస్తామని చెప్పారు. సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, టౌన్ సీఐ ఎంవీఎస్ నాగరాజు, సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వాడపల్లి శ్యామలరావు, ఎండీ సుల్తాన్ బాషా, సెక్రటరీ ఎండీ జానీ, కోశాధికారి బి.రాంబాబు, జాయింట్ సెక్రటరీ వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఎండీ అమీర్ బాషా, జవహర్‌బాషా, బి.రాజు, డి.శంకర్, దర్జీలు గెద్దడ వెంకటేశ్వరరావు (వీఆర్ టైలర్స్) పాల్గొన్నారు.

కలిదిండి సెంటర్‌లో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుట్టుమిషన్ సృష్టికర్త చిత్రపటానికి నివాళులర్పించి ర్యాలీ నిర్వహించారు. టైలర్ సంఘ మండల అధ్యక్షుడు నూర్జన్, సభ్యులు నయిమ్, ప్రసాద్, శివ, సుబ్రమణ్యం, స్వామి , అమ్మాజీ, వినయ్ తులా, ఖద్దర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**పామర్రు:** టైలర్స్ అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. టైలర్స్ డే సందర్భంగా టైలరింగ్ మిషన్ రూపకర్త విలియమ్స్ హోవే జయంతిని స్థానిక గఫార్ సెంటర్‌లో టైలర్సు అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే టైలర్స్ జెండాను ఆవిష్కరించి, హోవే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దర్జీలకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలను అందించి ఆర్థిక చేయూత ఇస్తోందని అన్నారు. టైలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అర్జంపూడి మాణిక్యాలరావు, కానూళ్ల కిషోర్‌బాబు, దునుకు దుర్గా ప్రసాద్ మాట్లాడారు. సీనియర్ టైలర్ తోట సాయిబాబు, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌లను ఘనంగా సన్మానించారు. మాజీ అధ్యక్షులు దునుకు దుర్గా ప్రసాద్, కార్యదర్శి మంచాల సత్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు పసుపులేటి న రసింహారావు, అన్నవరపు వీరాంజనేయులు, తాత కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడటౌన్:** స్థానిక ఎన్జీఓస్ హోమ్‌లో టైలర్స్, వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే నిర్వహించారు. తొలుత స్థానిక టైలర్స్ స్ట్రీట్‌లో టైలర్స్ అసోసియేషన్ జెండా ఎగురవేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ మాట్లాడారు. సీనియర్ టైలర్స్‌ను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు లంకపల్లి లాజరు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు పాలేటి చంటి, అసోసియేషన్ కార్యదర్శి ఎండీ చాన్ భాషా, ఎం మంగరాజు, రసూల్‌బేగ్, సయ్యద్ గఫార్, ఎం.సాంబశివరావు, సీహెచ్ జోషి, రిజ్వాన్, ఎం.వెంకటేశ్వరరావు, సీహెచ్. సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**తోట్లవల్లూరు:** టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు పేర్కొన్నారు. తోట్లవల్లూరులో టైలర్ల దినోత్సవం నిర్వహించారు. జెండాను శ్రీనివాసరావు ఆవిష్కరించారు. సీఎం వైఎస్ జగన్ ప్రతి ఏటా టైలర్‌కు రూ.10 వేల సాయాన్ని అందిస్తూ అండగా నిలిచారని చెప్పారు. మాజీ వైస్ ఎంపీపీ పీఎస్ కోటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం ప్రాంతీయ కార్యదర్శి తమ్మన ఉమామహేశ్వరరావు, టైలర్ అసోసియేషన్ నాయకులు అబ్దుల్ సత్తార్, గాజుల సాంబశివరావు, చాపల సాంబశివరావు, నసీమ్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

**పెదపూడి(మొవ్వ):** టైలర్స్ డేను మంగళవారం మొవ్వ మండలం కూచిపూడి-పెదపూడి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలరింగ్ మిషన్ రూపకర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ టైలర్స్ అయిన అల్లంశెట్టి వెంకటస్వామి, యద్దనపూడి సుబ్బారావులను ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శిలు తాతా వీరబాబు, తోట సాంబశివరావు, కోశాధికారి కాటూరి శ్రీకాంత్, చెరుకు రాజు, వెంకటేశ్వరరావు, చిగురుపల్లి ఏడుకొండలు, ఆకుల సాయిబాబు, వెంకటేశ్వరమ్మ, శ్రావణి, సల్మాబేగం తదితరులు పాల్గొన్నారు.

- **చోరీ కేసులో నిందితుడికి జైలు**

**గుడివాడరూరల్:** చోరీ కేసులో నిందితుడికి విజయవాడ 7వ అదనపు మెట్రోపాలిటిన్ మేజిస్ట్రేట్ రైల్వేకోర్టు న్యాయమూర్తి నాలుగు నెలల జైలు శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పారు. గుడివాడ రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం గత ఏడాది అక్టోబర్ 14న ధర్మవరం నుంచి నర్సాపురం వెళ్తున్న ట్రైన్‌లో ఓ మహిళకు చెందిన బ్యాగ్ అపహరణకు గురైంది. ఈ విషయమై రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. విజయవాడ రైల్వే పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.సాయినాథ్ ఆధ్వర్యంలో గుడివాడ రైల్వే ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది దర్యాప్తు చేశారు. పాత నేరస్తుడు అయిన గుంటూరు జిల్లా శావల్యాపురం మండలం పొట్లూరు గ్రామానికి చెందిన పావులూరి అనిల్‌ను గుర్తించి అరెస్ట్ చేశారు. రెండు సెల్‌ఫోన్లు, బంగారు కమ్మలు ఉన్న బ్యాగ్‌ను గత ఏడాది అక్టోబర్ 24వ తేదీన స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని విజయవాడ 7వ అదనపు మెట్రోపాలిటిన్‌మేజిస్ట్రేట్ రైల్వే కోర్టులో హాజరుపర్చగా నేరం రుజువు కావడంతో నాలుగు నెలలు జైలుశిక్ష విధించారు. నేరం రుజువయ్యేలాఆధారాలు సేకరించినఎస్ఐ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ బాలకృష్ణ, సిబ్బందికి రైల్వే ఉన్నతాధికారులు రివార్డు అందజేశారు.

- **పెట్రోల్ బంకు ఆకస్మిక తనిఖీ**

**తోట్లవల్లూరు:** వినియోగదారులకు నాణ్యమైన పెట్రో ఉత్పత్తులను విక్రయించాలని తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య సూచించారు. మండల కేంద్రమైన తోట్లవల్లూరులో కృష్ణా కరకట్ట వెంబడి ఉన్న లక్కీ ఫిల్లింగ్ స్టేషన్‌ను మంగళవారం సాయంత్రం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పెట్రోల్, డీజిల్ నాణ్యత, కొలతలను పరిశీలించారు. ఆయన వెంట పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

- **ఎనిమిదో రోజుకు చేరిన జాతర**

**కైకలూరు:** కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతర మంగళవారం ఎనిమిదో రోజుకు చేరింది. భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. అమ్మవారికి వస్త్రాలంకరణ పుష్పాలంకరణ, ఉచిత ప్రసాద వితరణ దాతగా కైకలూరుకు చెందిన బండారు అనిల్ కుమార్, అశ్విని దంపతులు వ్యవహరించారు. తామరకొల్లుకు చెందిన మీగడ సత్యనారాయణ కోలాట ప్రదర్శన, మోహిని బస్మాసుర పౌరాణిక పద్య నాటక ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఆలయ ఈఓ కేవీ గోపాలరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## సంక్షిప్తంగా...

- **బకాయిలు విడుదల చేయాలి**

**పామర్రు:** పెన్షనర్లకు1.7.2018 నుంచి రావాల్సిన డీఆర్ బకాయిలను విడుదల చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సంగం సుబ్బారెడ్డి కోరారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయం వద్ద మంగళవారం సాధారణ సమావేశం నిర్వహించారు. మెడికల్ రీ యింబర్సుమెంట్ గరిష్ఠ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంపుదల చేయాలని తీర్మానించారు. సంఘ అసోసియేటివ్ అధ్యక్షుడు వైఎస్ బోసు, ఎంఆర్కె ఆచార్యులు, నందిపాటి నాగిరెడ్డి, కోశాధికారి కోడూరు వీరయ్య, సభ్యులు పోలు రాజు, జి.అచ్చియ్య, సీహెచ్ సాంబశివరావు, పాండురంగారావు, సాంబశివరావులు పాల్గొన్నారు.

- **సేంద్రియ ఎరువులపై అవగాహన**

**గుడివాడరూరల్:** సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులు అవగాహన పెంచుకోవాలని ప్రకృతి వ్యవసాయశాఖ కన్వీనర్ జి.లక్ష్మీరజని పేర్కొన్నారు. వలివర్తిపాడు గ్రామంలో అంబేడ్కర్ గ్రామ సంఘంలోని రైతులు, డ్వాక్రా సంఘ సభ్యులకు నవధాన్యాలతో భూమి సస్యశ్యామలంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని రైతులు పెంచుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకం వల్ల మానవాళికి పలు రకాల దుష్పరిమాణాలు కలుగుతాయన్నారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి భవిష్యత్‌లో ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారిస్తే ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శిక్షణా ప్రతినిధి గోళ్ల గంగరాజు, సెర్ఫ్ సిబ్బంది సుజాత, రైతులు పాల్గొన్నారు.

- **తాగునీటి సమస్య రాకుండా చూడాలి**

**మొవ్వ:** రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని మండల పరిధిలోని గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ కొండేటి ఇందిర కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ఇటీవల కొంత కాలంగా నిలిపివేసిన అవనిగడ్డ-విజయవాడ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ వయా మొవ్వ-కూచిపూడి-పామర్రు సర్వీస్‌ని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని మొవ్వ మండల నాయకులు సభలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఎంపీటీసీ, సర్పంచ్‌లు సభా దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారుల తమతమ శాఖల ద్వారా అమలవుతున్న పనుల, కార్యక్రమాల పురోగతిని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి మురళీ, ఎంపీడీవో జీ సుధా ప్రవీణ్, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

- **డప్పులు, దుస్తుల పంపిణీ**

**పామర్రు:** సమాజంతో అంతరించిపోతున్న కళలను గుర్తించడమే కాకుండా ప్రతి కళాకారుడిని అందరూ సహృదయంతో ఆదరించాలని పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని పసుమర్రు గ్రామంలోని డప్పు కళాకారులకు ప్రభుత్వ సహకారంతో అందజేసిన డప్పులు, దుస్తులు. గజ్జెలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి కళాకారుడిని ఆదుకునే విధంగా నవరత్న పథకాలలో కళాకారులకోసం ప్రత్యేక నిధులు కేటాయించారని అన్నారు. ఆ నిధులతో కళాకారుల జీవభృతికి అవసరమైన డప్పులు, దుస్తులు, గజ్జెలను అందజేస్తున్నామన్నారు. జుఝువరం, పసుమర్రు గ్రామాల్లో డప్పు కళాకారులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి పెయ్యల రాజు, గ్రామ సర్పంచ్ నాగేంద్రరరావు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు , సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.